క్లుప్తంగా

గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తా



మోర్తాడ్: ఏర్గట్లలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి గ్రామ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. గురువారం ఏర్గట్లలో గ్రామ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. యువతకు విజ్ఞానం అందించేందుకు గ్రంథాలయ శాఖ ఏర్పాటుకు చొరవ తీసుకుంటామని అన్నారు. అనంతరం చైర్మన్‌ను వీడీసీ సభ్యులు సన్మానించారు.

జొన్న పంట పరిశీలన



వేల్పూర్: మండలంలోని పడగల్‌లో రైతులు సాగు చేస్తున్న జొన్న పంటను మండల వ్యవసాయాధికారి శ్రుతి గురువారం పరిశీలించారు. ఆమె వెంట సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బొంబాయి గంగాధర్, ఏఈఓలు ప్రశాంత్, సాయిరాం, రాజు, ముత్యం, జాన్, రాజేశ్, లింగారెడ్డి, రైతులు ఉన్నారు.

విద్యార్థుల పొలం బాట

మోర్తాడ్: మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఏడో తరగతి విద్యార్థులు వరి పొలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రమీలారాణి, ఉపాధ్యాయులు విలాస్, లత, లహరిక పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



వేల్పూర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈవో రేణుక పేర్కొన్నారు. వేల్పూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మండల ప్రాథమిక పాఠశాలల క్రీడలను ప్రారంభించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మండలంలో ప్రైమరీ స్కూళ్ల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజన్న, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ



రెంజల్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకుడు కాశం సాయిలును గురువారం పార్టీ నియోజకవర్గ నాయకురాలు అయేషా ఫాతిమ గురువారం పరామర్శించారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ నిరంజన, నాయకులు మౌలానా, రాఘవేందర్ ఉన్నారు.

తడి-పొడిచెత్తపై అవగాహన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో గురువారం తడి-పొడిచెత్తపై శానిటరి ఎస్సై గజానంద్ అవగాహన కల్పించారు. తమ పరిసరాలను రోడ్లను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంసీ వైస్ చైర్మన్‌కు సన్మానం

పెర్కిట్: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్మూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వితం జీవన్‌ను ఎంఈవో రాజ గంగారాం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు జగదీశ్, శ్రీనివాస్, కృష్ణా రెడ్డి, చిన్నయ్య, కృష్ణ చైతన్య, అరుంధతి, అర్పిత, రాము, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య హిందీ ఉపాధ్యాయులు అంజద్, విమలను సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్తాబైన ఆలయాలు

- నేడు వైకుంఠ ఏకాదశి.. తరలిరానున్న భక్తులు
- ఉత్తర ద్వార దర్శనం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీలు



ముస్తాబైన ఆర్మూర్ జెండాగల్లీలోని వేంకటేశ్వర ఆలయం

ఆర్మూర్‌టౌన్/ పెర్కిట్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆర్మూర్ పట్టణంలోని వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని జెండా గల్లీలో ఉన్న శ్రీవేంకటేశ్వర ఆలయం శుక్రవారం నిర్వహించే ఉత్సవాలకు ముస్తాబైంది. విద్యుత్‌కాంతులతో, అరటి ఆకులతో అందంగా ముస్తాబు చేశారు. ఆలయంలో డిసెంబర్ 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 14 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ ఆలయాన్ని 300 ఏళ్ల క్రితం నిర్మించినట్లు ఆలయ పూజారులు చెబుతున్నారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో బాలాజీ జెండాను ప్రతిష్ఠించి 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున్న జాతర జరుగుతుంది. దీంతో పాటు వైకుంఠ ఏకాదశి రోజున ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. స్వామివారిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటారు. ఆలయంలో శుక్రవారం వంద లీటర్ల పాలతో స్వామివారిని అభిషేకం చేయనున్నారు. అనంతరం ఆ పాలను భక్తులకు తీర్థంగా ఇవ్వనున్నారు. శుక్రవారం ఉదయం 6.30 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి రోజు సుమారు 10వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. పెర్కిట్‌లోని శ్రీ రమాసత్యనారాయణ స్వామి ఆలయంతో పాటు చేపూర్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వారా దర్శనానికి ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చేపూర్ వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనంతో పాటు పల్లకి సేవ, గిరి ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వీడీసీ అధ్యక్షుడు ఎస్ రుక్మాజీ పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



పెర్కిట్/ ఆర్మూర్‌టౌన్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా రవాణ శాఖ అధికారి ఉమామహేశ్వర రావు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శ్రీ భాషిత హైస్కూల్‌లో గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎంవీఐ వివేకనంద రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, షాబాజ్ ఉద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఎంవీఐ కార్యాలయాన్ని డీటీవో ఉమామహేశ్వర్‌రావు పరిశీలించారు. ఎంవీఐ వివేకానంద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి



ఆర్మూర్: సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో అందించే ఉచిత ఫిజియోథెరపీని వైకల్యంతో బాధపడే పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ మండల విద్యాధికారి రాజగంగారాం సూచించారు. పట్టణంలోని భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు అరుణ, కిషన్, సురేశ్, అలేఖ్య, రఘు, రవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్‌లో ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే సొసైటీ గిడ్డంగి నిర్మాణానికి స్థానిక గ్రామ కమిటీ సభ్యులు గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనీకాంత్, బాబయ్య, కుందారం శ్రావణ్, రాదారపు నర్సయ్య, ధన్‌రాజ్, అంజి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

బోధన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి గోదావరి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలోని గ్రామ చావిడి వద్ద సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నర్సక్క, నాగమణి, బి పాషా బేగం, మల్లేశ్ పాల్గొన్నారు.

బీజేపీ నేత దిష్టిబొమ్మ దహనం



నందిపేట్: వయనాడు ఎంపీ ప్రియాంకగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ సీనియర్ నాయకుడు బీదరి రమేశ్ దిష్టిబొమ్మను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో గురువారం దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు వైఎస్ గంగాధర్, ఈసూబ్, జమీల్, దమ్మాయి శ్రీను, బైండ్ల ప్రశాంత్, నిఖిల్, రాజేందర్, పోశెట్టి, భూమన్న, గుండు హరీశ్, నాగరాజ్, దశరథ్, దాసు, మాన్పూర్ భూమేశ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

రుద్రూర్: పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయం అనే అంశంపై క్యూఆర్ కోడ్‌ను గురువారం రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయన్న ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పోలీసులు అందిస్తున్న సేవలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని పేర్కొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మాక్లూర్: భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.12వేలు ప్రకటించటాన్ని హర్షిస్తూ మండలంలోని చిక్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. రవి ప్రకాశ్, బూరోల్ల అశోక్, గుండారం శేఖర్, బి దయాకర్‌రావు, ఎస్ వెంకటేశ్వరరావు, భరత్, విఠల్, భోజన్న, రాజన్న, కురుమ భూమన్న పాల్గొన్నారు.

రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బోధన్‌టౌన్: అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విస్మరిస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, అక్కడి నుంచి ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని సబ్‌కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రవీందర్ యాదవ్, గిర్దావర్ గంగారెడ్డి, శ్రీరాం, నర్సింగ్‌రావు, గంగారాం, వీఆర్ దేశాయ్, ఆకుల శ్రీనివాస్, అశ్వక్, నక్క లింగారెడ్డి, రవిశంకర్‌గౌడ్, సాగర్, ప్రవీణ్ జాదవ్, ముబీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

బోధన్: పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం స్థానిక పారా లీగల్ వలంటీర్ల బృందం సభ్యులు పరిశీలించారు. పారా లీగల్ వలంటీర్లు పద్మాసింగ్, రమణ, న్యాయవాది కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

బోధన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను ప్రజా సంఘాల నాయకులు విజయవంతం చేయాలని హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా ప్రతినిధులు కోరారు. గురువారం పట్టణ కేంద్రంలో సంస్మరణ సభ వాల్ పోస్టర్లను హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా ప్రతినిధి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

మాక్లూర్/ బాల్కొండ: మాక్లూర్ మండలంలోని చిక్లీలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవిప్రకాశ్ గురువారం అందజేశారు. బాల్కొండ మండలంలోని నాగాపూర్‌లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

రుద్రూర్: నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి కావాల్సిన సామాగ్రిని సామాజిక కార్యకర్త ఎంఏ హకీం సమకూర్చి ఆర్థిక చేయూత అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్, నిసార్, పాషా తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్/ డొంకేశ్వర్: ఆర్మూర్ పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఆర్మూర్ డివిజన్ ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నూతన క్యాలెండర్, డైరీని డీఈ రాజేశ్వర్‌రావు ఆవిష్కరించారు. రుద్రూర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ టీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్లను ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఆవిష్కరించారు. డొంకేశ్వర్ మండల పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ నరేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ అందించాలి



కమ్మర్‌పల్లి: పసుపు సాగు చేసే రైతులకు వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డికి కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ విన్నవించింది. గురువారం కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన స్థానం సందర్శనకు వచ్చిన కోదండరెడ్డికి మార్కెట్ కమిటీ పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికి సన్మానించింది. పసుపు ఉడక బెట్టే యంత్రాలు, డ్రమ్ములు, టార్పాలిన్ కవర్లు తదితర పరికరాలను సబ్సిడీపై అందించాలని కోరారు. వినతిపత్రాన్ని అందజేశారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, రైతులు కొమ్ముల రవీందర్‌రెడ్డి, సుంకరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కౌమార దశ మార్పులపై అవగాహన

బోధన్: సాలూర మండలం హున్సా మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛంద సంస్థ వర్ప్స్ ఆధ్వర్యంలో కౌమార దశలో వచ్చే మానసిక, శారీరక మార్పులపై అవగాహన సమావేశం నిర్వహించారు. చంద్రశేఖర్, రజిత, పాఠశాల హెచ్‌ఎం రమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

ఎడపల్లి: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ దన్వాల్, సిబ్బంది ఉన్నారు.

నీటి వసతి కల్పించాలి

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ వైకుంఠధామంలో నీటి వసతి కల్పించాలని మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ గుడిసె అంజమ్మ ఎంపీడీవో రాజశ్రీనివాస్‌కు విన్నవించారు. అంత్యక్రియలకు వచ్చే ప్రజలకు స్నానాలకు ఇబ్బందిగా ఉందని వివరించారు. గతంలో ఉన్న మాదిరిగానే నీటితొట్టెను ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలి



దూపల్లిలో నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్



బాల్కొండలో..

రెంజల్/బాల్కొండ/వేల్పూర్: ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి హైస్కూల్‌ను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు పూర్తయిన సిలబస్ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హెచ్‌ఎం వెంకటలక్ష్మి, సోమలింగంగౌడ్, కృష్ణ, సాయన్న ఉన్నారు. ముప్కాల్ మండలం కొత్తపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల ప్రత్యేకాధికారిణి స్రవంతి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో ఆనంద్ నరేశ్, ఎంపీవో గౌస్‌మొయినొద్దీన్, ఎంఈవో రవి, హెచ్‌ఎం రఘు, ఉపాధ్యాయులు ఉన్నారు. వేల్పూర్ మండలంలోని పడగల్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో బాలకిషన్ తనిఖీ చేశారు. పడగల్, అమీనాపూర్‌లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఆయన వెంట హైస్కూలు హెచ్‌ఎం రాంచందర్, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

రైతులకు తక్కువ ధరకే భోజనం



మోర్తాడ్: నిజామాబాద్ మార్కెట్ కమిటీకి వచ్చే రైతులకు నాణ్యమైన భోజనాన్ని రూ.40కే అందించేలా కృషి చేస్తున్నామని చైర్మన్ ముప్ప గంగారెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన ఏర్గట్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మార్కెట్ ఆవరణలో అన్ని రకాల వసతులు సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏర్గట్ల రైతులు చైర్మన్‌ను సన్మానించారు. శివన్నోల్ల శివకుమార్, సోమ దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్‌లోని విజయ్ హైస్కూల్, స్మైల్ ద స్కూల్‌లో, కోటగిరిలోని శ్రీ వేద హైస్కూల్‌లో, బోధన్ పట్టణంలోని ఇందూర్ ప్రైమరీ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: మండల కేంద్రంలోని పోచంపాడ్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం గోదావరి గురువారం పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1వ వరకు ఆన్‌లైన్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బైక్‌ల వేలం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో గురువారం రెండు వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ స్టీవేన్ సన్ పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

నేడు ఆశావర్కర్ల ధర్నా

రుద్రూర్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రూ. 18వేల వేతనం కోసం శుక్రవారం ఎమ్మెల్యేల ఇళ్ల ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆశావర్కర్స్ యూనియన్ సభ్యులు తెలిపారు. గురువారం ధర్నాకు సంబంధించిన వినతిపత్రాన్ని రుద్రూర్ పీహెచ్‌సీ నోడల్ ఆఫీసర్ జ్యోతికి అందజేశారు. కార్యక్రమంలో భూలక్ష్మి, లత, పుష్ప, నిర్మల తదితరులు పాల్గొన్నారు

నూతన కార్యవర్గం ఎన్నిక..

బాల్కొండ: ముప్కాల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గద్దల జగన్, ఉపాధ్యక్షుడిగా మిట్ట రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బషీరాబాద్ రాజేశ్వర్, ప్రచార కార్యదర్శులుగా శేఖర్, గద్దల రాజేశ్వర్ ఎన్నికయ్యారు.

ముప్కాల్ మండల మాదిగ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గద్దల రాజేశ్వర్, ఉపాధ్యక్షుడిగా నరేశ్, ప్రధాన కార్యదర్శిగా గద్దల గంగాధర్, కార్యదర్శిగా శేఖర్, కోశాధికారిగా గుంటి నరేశ్ ఎన్నికయ్యారు.

రుద్రూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ ఆధ్వర్యంలో ఆశా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా భూలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లత, కోశాధికారిగా మాధవి, సహాయ కార్యదర్శిగా రాధ, ఉపాధ్యక్షులుగా రంజన, పుష్ప, కార్యవర్గ సభ్యులుగా నిర్మల, నాగమణి, లక్ష్మి, గంగామణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నన్నేసాబ్ ప్రకటించారు.

సన్మానం..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో పుడమిరత్న విశిష్టసేవ పురస్కారం అందుకున్న సామాజిక సేవకుడు పట్వారి తులసీని సన్మానించారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వంగా ఉందని హెచ్‌ఎం పేర్కొన్నారు.ఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 - గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 10.40 పుష్ప-2(తెలుగు)-6.15
స్క్రీన్-2 - గేమ్ ఛేంజర్(తెలుగు)-7.30 11.00 2.30 6.00 9.30
స్క్రీన్-3- గేమ్ ఛేంజర్(తెలుగు)- 8.15 11.45 3.15 6.45 10.15
స్క్రీన్-4 గేమ్ ఛేంజర్(తెలుగు)- 7.00 10.30 2.00 5.30 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.15 10.35 2.15 5.45 9.15
స్క్రీన్-2 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 6.15 9.50
స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 6.15 9.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గేమ్ ఛేంజర్(తెలుగు)-4.30 8.00 11.30 3.00 6.30 10.00
స్క్రీన్-2 గేమ్‌ఛేంజర్(తెలుగు)- 5.30 9.00 12.30 4.00 7.30 11.00
స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)- 5.10 8.40 12.10 3.40 7.10 10.40
స్క్రీన్ -4 గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.00 7.30 11.00 2.30 10.25 పుష్ప-2(తెలుగు) - 6.00

లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు) - 11.00 2.00 6.00 10.00
దేవి గేమ్‌ఛేంజర్(తెలుగు)-11.00 2.00 6.00 10.00
నటరాజ్ గేమ్ ఛేంజర్(హిందీ)-11.00 2.00 6.00 10.00
విజయ్ పుష్ప-2 (తెలుగు)-10.30 2.15 6.10 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	73,445		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

సంక్షిప్తం

బహుమతులు అందజేత

వేల్పూర్: మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు. స్కూల్ కరస్పాండెంట్ పిల్లమారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫాతిమాషేక్‌కు ఘన నివాళి

వేల్పూర్: సావిత్రిబాయిపూలే స్నేహితురాలు, దేశంలో మహిళా విద్యకోసం కృషిచేసిన ఫాతిమాషేక్ 194 జయంతిని మండలంలోని రామన్నపేట్‌లో గురువారం అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన స్వాములు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయం నుంచి అయ్యప్పస్వాములు నాగేశ్‌శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. 60మంది స్వాములు బస్సులో బయలు దేరారు. వీరిలో పృథ్వీరాజ్ స్వామి, ధనుంజయ్‌స్వామి, జూటాల మహేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

డొంకేశ్వర్: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని మోటివేషనల్ ట్రైనర్ మారుతి అన్నారు. గురువారం డొంకేశ్వర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అండ్ మోటివేషనల్ తరగతి నిర్వహించారు. చక్కగా చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పాఠశాల హెచ్‌ఎం సురేశ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరిసాగుపై అవగాహన

నందిపేట్: మండలంలోని వన్నెల్(కే) గ్రామంలో వరిసాగులో తడి-పొడి సాగువిధానంపై శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి రైతులకు ఉచితంగా పైపులను అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి జ్యోత్స్న భవాని, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు గంగాధర అఖిలేశ్, ఫౌండేషన్ ప్రతినిధులు సీహెచ్ రాజేశ్, రాహుల్, రైతులు పాల్గొన్నారు.